మెయిన్

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 25
పేజీలు : 3

సోమవారం
11.08.2025

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ


## సృష్టి కేసులోకి ఈడీ ఎంట్రీ..

### -హైదరాబాద్ పోలీసులకు లేఖ

**టీ మీడియా, ఆగష్టు 10,హైదరాబాద్:** సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ కేసులోకి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఎంట్రీ ఇచ్చింది. మనీలాండరింగ్ ఆరోపణల నేపథ్యంలో కేసు వివరాలు ఇవ్వాలంటూ హైదరాబాద్ పోలీసులకు ఈడీ అధికారులు లేఖ రాశారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సహా మొత్తం ఎనిమిది రాష్ట్రాల్లో డాక్టర్ నమ్రత కార్యకలాపాలు సాగిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. చైల్డ్ ట్రాఫికింగ్ ద్వారా ఆమె రూ. కోట్లు సంపాదించినట్లు సమాచారం.మొత్తం 86 మంది పిల్లలను చైల్డ్ ట్రాఫికింగ్‌కు పాల్పడినట్లు డాక్టర్ నమ్రతపై ఆరోపణలు ఉన్నాయి. సరోగసీ పేరుతో అక్రమంగా పిల్లల వ్యాపారం చేసినట్లు ఈడీ అనుమానాలు వ్యక్తం చేసింది. సుమారు రూ.40 కోట్ల మేర హవాలా రూపంలో లావాదేవీలు జరిగినట్లు అనుమానిస్తున్నారు. కాగా, విదేశాల్లో పెట్టుబడులు పెట్టినట్లు పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.




## ప్రతి ఎకరానికి సాగునీరు

# అందేలా కృషి

- డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు
- బనకచెర్ల అడ్డుకుంటాం
- ఎత్తిపోతల పథకానికి మంత్రులతో కలిసి శంకుస్థాపన








**టీ మీడియా ,ఆగస్టు 10,మధిర:** ఖమ్మం జిల్లాలోని ప్రతి ఎకరానికి కృష్ణ, గోదావరి జలాలను వినియోగించుకుంటూ సాగునీరు అందించేందుకు కృషి చేస్తున్నామని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు అన్నారు.ఆదివారం రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు మధిర, ఎర్రుపాలెం మండలాలకు సాగునీరు అందించేందుకు 630 కోట్లతో చేపట్టిన జవహర్ ఎత్తిపోతల పథకం పనులకు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు వాకాటి శ్రీహరి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మంత్రులు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఎమ్మెల్యేలు రాందాస్ నాయక్, మట్ట రాగమయి లతో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ నాగార్జునసాగర్ 3వ జోన్ లో ఉన్న ఆయకట్టుకు రెండవ జోన్ నుంచి సాగు నీరు అందించాలని ఈ ప్రాంత ప్రజలు కొన్ని దశాబ్దాలుగా పాలకులకు అనేక సార్లు విజ్ఞప్తి చేశారని అన్నారు. మధిర ప్రాంతంలో కట్టలేరు, వైరా, మున్నేరు నదులు ప్రవహిస్తున్నా నీరు మనకు అందలేదని అన్నారు.కట్టలేరు ప్రాజెక్టు ఆధునికరణ పూర్తి చేశామని అన్నారు. 2012 ప్రాంతంలో జవహర్ ఎత్తిపోతల పథకానికి మంజూరు ప్రతిపాదనలు సమర్పించామని, గత పాలకులు 10 సంవత్సరాల కాలంలో ఈ ప్రాజెక్టు నిర్లక్ష్యానికి గురి చేశారని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రభుత్వం దృష్టికి ఈ ప్రాజెక్టు తీసుకుని వచ్చి, సర్వే నిర్వహించి, నిధులు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. మధిర ప్రాంతంలో అధికంగా వ్యవసాయంపై ప్రజలు ఆధారపడి ఉన్నారని, నీటిని సద్వినియోగం చేసుకుంటేనే ఇక్కడ అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. చిరకాలం గుర్తుండే అద్భుతమైన ప్రాజెక్టుకు నేడు శంకుస్థాపన చేయడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. పాలేరు నుంచి సత్తుపల్లి వరకు నాగార్జున సాగర్ ఎడమ కాలువ ద్వారానే పంటలు పండుతున్నాయని అన్నారు. ప్రతి రోజూ 11 టీఎంసీల నీరు ఆంధ్రప్రదేశ్ తీసుకునేలా పనులు చేస్తుందని, ఈ దోపిడి ఇలాగే కొనసాగితే 20 రోజులలో శ్రీశైలం ఖాళీ అవుతుందని, నాగార్జునసాగర్ చివరి ఆయకట్టు సాగు నీరు అందేలా పోరాటాలు కొనసాగించాలని అన్నారు. జలవనరుల శాఖ నుంచి కోర్టు వరకు అన్ని అవకాశాలను వినియోగించుకుంటూ రాయలసీమ ప్రాజెక్టులు, బనకచర్ల ప్రాజెక్టు అడ్డుకోవాలని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కూడా రాయలసీమ ఎత్తిపోతల పథకం ఆపాలని డిప్యూటీ సీఎం విజ్ఞప్తి చేశారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కోసం 7 మండలాలను ఏపి కు కట్టబెట్టడం అన్యాయమని అన్నారు. బనకచర్ల ప్రాజెక్టుకు ఎట్టి పరిస్థితుల్లో ఒప్పుకునేది లేదని, తెలంగాణ సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి చేసిన తర్వాత, వరద జిల్లాలో మన హక్కు తేలిన తర్వాతే కింది రాష్ట్రాలు ప్రాజెక్టుల గురించి ఆలోచించాలని ఆయన అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జి మంత్రి వాకాటి శ్రీహరి మాట్లాడుతూ, గత పది సంవత్సరాల పాటు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో పేదలను గత పాలకులు మోసం చేశారని, ప్రస్తుత ప్రజా ప్రభుత్వం నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేస్తున్నామని అన్నారు. వరి పండించిన రైతులకు గిట్టుబాటు ధరతో పాటు క్వింటాల్ 500 రూపాయల బోనస్ ప్రభుత్వం అందించిందని గుర్తు చేశారు. దేశంలో మరే రాష్ట్రంలో లేని విధంగా మన రైతులు పండించిన సన్న రకం ధాన్యాన్ని బియ్యం గా మార్చి పేద ప్రజలకు రేషన్ కార్డుల ద్వారా ఉచితంగా పంపిణీ చేస్తున్నామని అన్నారు. వైద్య , విద్యా, వ్యవసాయ రంగాలలో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబెట్టేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని అన్నారు.తక్కువ ఖర్చు 630 కోట్లతో 33 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ చేసే దిశగా జవహర్ ఎత్తిపోతల పథకం ప్రభుత్వం నిర్మిస్తుందని అన్నారు. పేదల సంక్షేమానికి చిత్తశుద్ధితో పనిచేస్తున్న ప్రభుత్వానికి ప్రజలు బలోపేతం చేయాలని ఆయన కోరారు.నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ఖమ్మం ప్రాంతంతో తనకు అత్యంత సన్నిహిత సంబంధాలు ఉన్నాయని అన్నారు. మధిర ప్రాంతానికి గేమ్ చేంజర్ గా జవహర్ ఎత్తిపోతల పథకం ఉంటుందని అన్నారు. 630 కోట్లతో చేపట్టిన జవహర్ ఎత్తిపోతల పథకం పనులను సంవత్సరం లోపు పూర్తి చేయాలని మంత్రి సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. జవహర్ ఎత్తిపోతల పథకం ద్వారా 33 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుందని, వైరా నదిలో 120 రోజులలో 4 టీఎంసీలు ఎత్తిపోసెలా ఈ ప్రాజెక్టు రూప కల్పన చేశామని, ఈ ప్రాజెక్టు నిర్మాణానికి 190 ఎకరాల భూ సేకరణ చేయాల్సి ఉంటుందని దీనికోసం ప్రత్యేకంగా 45 కోట్లు కేటాయించినట్లు మంత్రి తెలిపారు. మధిర మండలంలో 13 వేల ఎకరాల, ఎర్రుపాలెం మండలంలో 19 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుందని అన్నారు. గత పాలకులు చేసిన అస్తవ్యస్త పాలన కారణంగా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ చితికి పోయిందని, అటువంటి సమయంలో ఆర్థిక శాఖ, విద్యుత్ మంత్రిగా బాధ్యతలు తీసుకున్న డిప్యూటీ సీఎం అద్భుతంగా పనిచేస్తున్నారని, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతూ పేదల సంక్షేమాన్ని కొనసాగిస్తున్నారని, అదే సమయంలో పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. సీతారామ ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేసి ఉమ్మడి ఖమ్మం జిల్లాకు పుష్కలంగా గోదావరి నది జలాలు తీసుకొని వస్తామని మంత్రి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్మిస్తున్న బనకచర్ల ప్రాజెక్టుకు తెలంగాణ ప్రభుత్వం వ్యతిరేకంగా పనిచేస్తుందని, గోదావరి నది బోర్డు నుంచి సిడబ్ల్యుసి వరకు ప్రతి దశలో ఆ ప్రాజెక్టును అడ్డుకుంటామని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో గత పాలకులు చేసిన అవినీతి కారణంగానే ఆ ప్రాజెక్టు కూలిపోయిందని జస్టిస్ కమిషన్ రిపోర్ట్ అందించిందని అన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ, దిండి, సీతారామ, పాలమూరు, దేవాదుల ప్రాజెక్టులను పూర్తి చేస్తామన్నారు. ప్రతి అర్హులైన పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నామన్నారు. భూ భారతితో పేద రైతులకు న్యాయం చేశామన్నారు. రేషన్ కార్డుదారులకు ఉచితంగా సన్న బియ్యం ఇస్తున్నామన్నారు. రూ. 1200 కోట్లతో ఆర్ అండ్ బి రోడ్ల నిర్మాణం చేపట్టామన్నారు. వంగవీడుకు డబల్ రోడ్ వేస్తామన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ,లి జోన్ 3 లో ఉన్న బ్రాంచీ కేనాల్ మీద మధిర, ఎర్రుపాలెంలో 33 వేల ఎకరాల ఆయకట్టు ఉన్నా నీరు సరిగ్గా అందక రైతులు అనేక ఇబ్బందులకు గురి అయ్యారని తెలిపారు. 630 కోట్ల 30 లక్షల రూపాయలను ఖర్చు చేసి జవహర్ ఎత్తిపోతల పథకం నిర్మించడం ద్వారా ఆంధ్ర తో సంబంధం లేకుండా జోన్ 3 ఆయకట్టు జోన్ 2 పరిధిలోకి తీసుకురావడం జరుగుతుందని అన్నారు. గోదావరి నీటిని పాలేరు తీసుకొని వచ్చి కృష్ణా నది పరివాహక ప్రాంతంలో ఉన్న 33 వేల ఎకరాల రెండు పంటలు పండుతూ సస్యశ్యామలంగా పండించడం కోసం ఈ స్కీం ఉపయోగపడుతుందని అన్నారు.200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఆర్టిసి బస్సులో ఉచిత ప్రయాణం, 10 లక్షల వరకు ఆరోగ్యశ్రీ ద్వారా ఉచిత వైద్యం, ఉగాది నుండి రేషన్ కార్డు ద్వారా నాణ్యమైన సన్న బియ్యం సరఫరా, నూతన రేషన్ కార్డులు జారీ, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు వంటి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు. మొదటి విడత కింద 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేశామని, రాబోయే 3 సంవత్సరాల పాటు ప్రతి సంవత్సరం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని, అర్హులైన ప్రతి పేదవాడికి తప్పనిసరిగా ఇందిరమ్మ ఇల్లు అందుతుందని అన్నారు. ప్రతి సోమవారం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇంటి నిర్మాణ పురోగతి ఆధారంగా డబ్బులు పడుతున్నాయని అన్నారు. ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు, ఇరిగేషన్ సీఈ రమేష్, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ లో సీఎం రేవంత్ రెడ్డి

# ఆకస్మిక తనిఖీలు

- వరదల ప్రాంతాల పరిశీలన





**టి మీడియా, ఆగస్టు 10, హైదరాబాద్ బ్యూరో:** హైదరాబాద్ నగరంలో భారీ వర్షాల కారణంగా వరదలతో ముంచెత్తుతున్న ప్రాంతాల్లో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఇటీవల తక్కువ సమయంలో విపరీతమైన వర్షం కురవడం, పలుచోట్ల వరదలు ముంచెత్తుతున్న ప్రాంతాలను క్షేత్రస్థాయిలో తనిఖీ చేసిన ముఖ్యమంత్రి అలాంటి ప్రాంతాల్లో శాశ్వత పరిష్కార చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.అమీర్‌పేట్ బుద్ధనగర్, మైత్రివనం, బాల్కంపేట తదితర ప్రాంతాల్లో వరద ముంపుతో ప్రభావిత కాలనీలను ముఖ్యమంత్రి గారు ఆదివారం ఆకస్మిక సందర్శించి పరిశీలించారు. బుద్ధనగర్‌లో వరద నీటి డ్రెయిన్ సిస్టమ్‌ను పరిశీలించి అక్కడే అధికారులకు తగిన సూచనలు చేశారు. బాల్కంపేట ముంపు ప్రభావిత ప్రాంతంలో తలెత్తుతున్న సమస్యలను హైడ్రా కమిషనర్, ఇతర అధికారులను అడిగి తెలుసుకున్నారు. బుద్ధనగర్ ప్రాంతంలో కాలనీ రోడ్డు కంటే డ్రైనేజీ కాలువ ఎక్కువ ఎత్తులో ఉండటంతో ఇరుకుగా మారి వరద తీవ్రత పెరుగుతోందని గమనించిన ముఖ్యమంత్రి వెంటనే తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఆ కాలనీకి పక్కనే గంగూబాయి బస్తీకుంటను సందర్శించి ముఖ్యమంత్రి అధికారులకు పలు సూచనలు చేశారు. బస్తీకుంటను కొంతమంది పూడ్చేసి పార్కింగ్ కోసం వినియోగిస్తున్నారని స్థానికులు కొందరు ముఖ్యమంత్రి గారికి ఫిర్యాదు చేశారు. ఆ ప్రాంతంలో ప్రత్యేక ట్రంక్ లైన్ ఏర్పాటు చేసి వరద సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని, అందుకు వెంటనే ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఇటీవల పలు సందర్భాల్లో వరద నీరు నిలిచిన మైత్రీవనం వద్ద పరిస్థితిని పరిశీలించారు. స్థానికుల నుంచి వివరాలను అడిగి తెలుసుకున్నారు.అమీర్ పేట బుద్ధనగర్‌లో జశ్వంత్ అనే బాలుడితో ముఖ్యమంత్రి వివరాలు ఆరా తీశారు. బాలుడిని వెంట తీసుకుని ఆ ప్రాంతాన్ని కలియతిరిగారు. తాను 7 వ తరగతి చదువుతున్నానని, వరద నీరు ఇంట్లోకి వచ్చి పుస్తకాలు తడిసిపోయాయని ఆ బాలుడు ముఖ్యమంత్రి కి వివరించారు. భవిష్యత్తులో వరద పరిస్థితులు తలెత్తకుండా శాశ్వత పరిష్కారం చూపిస్తానని ముఖ్యమంత్రి బాలుడికి ధైర్యం చెప్పారు. ఆయా ప్రాంతాలను పరిశీలించిన తర్వాత ముఖ్యమంత్రి తీసుకోవలసిన చర్యలపై జీహెచ్ఎంసీ కమిషనర్, హైడ్రా కమిషనర్లకు, సంబంధిత అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు.

# అలాస్కాలో పుతిన్‌తో ట్రంప్ భేటీ

### జెలెన్‌స్కీకి కూడా ఆహ్వానం




**టీ మీడియా,ఆగస్టు 10,ఢిల్లీ బ్యూరో :**

ఉక్రెయిన్‌తో యుద్ధాన్ని ముగింపు పలికేందుకు చేసే ప్రయత్నాల్లో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ త్వరలో భేటీ కానున్నారు. అయితే ఆగస్టు 15న అలాస్కాలో జరిగే ఈ భేటీకి ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ కూడా ట్రంప్ ఆహ్వానించనున్నట్లుగా తెసుస్తోంది. అందుకోసం చర్యలు కూడా తీసుకుంటున్నట్లు సమాచారం. అందుకు సంబంధించిన అంశాలను వైట్?హౌస్ పరిశీలిస్తున్నట్లుగా అంతర్జాతీయ మీడియాల్లో కథనాలు వెలువడ్డాయి.అయితే, అలాస్కాలో పుతిన్, జెలెన్‌స్కీతో త్రైపాక్షిక భేటీ నిర్వహించాలని ట్రంప్ భావించారు. ఇదే విషయాన్ని అమెరికా ప్రత్యేక రాయబారి స్టీవ్ విట్‌కాఫ్ మాస్కో పర్యటన సమయంలోనూ తెలిపారు. దీనిపై క్రెమ్లిన్ నుంచి ఎలాంటి స్పందనా రాలేదు. దీంత తొలుత పుతిన్‌తో ద్వైపాక్షిక భేటీ జరిపి కాల్పుల విరమణ ఒప్పందానికి ఒప్పించాలని భావించారు. ఈ నేపథ్యంలోనే భేటీకి జెలెన్‌స్కీని ఆహ్వానించండంపై ట్రంప్ పునరాలోచిస్తున్నట్లుగా తెలుస్తోంది. శాంతి చర్చల్లో ఉక్రెయిన్?ను కూడా భాగం చేయాలని యూకే, ఫ్రాన్స్, ఇటలీ, జర్మనీ, పోలాండ్, ఫిన్లాండ్ వంటి యూరోపియన్ దేశాలు అగ్రరాజ్యానికి విజ్ఞప్తి చేయడం కూడా ఒక కారణంగా తెలుస్తోంది.అమెరికాలోని అలాస్కాలో పుతిన్‌తో భేటీ అవ్వనున్నట్లు ట్రంప్ ప్రకటించారు. ఈ సమావేశంలో పుతిన్?తో యుద్ధాన్ని ముగించడంపై చర్చలు జరపనున్నారని పేర్కొన్నారు. శాంతి ఒప్పందంలో భాగంగా భూభాగాల మార్పిడి ఉంటుందని ట్రంప్ తెలిపారు. అయితే భూభాగాల మార్పిడికి అంగీకరించేది లేదని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ స్పష్టం చేశారు. ఈ క్రమంలోనే ఉక్రెయిన్ అధ్యక్షుడు ఈ సమావేశంలో పాల్గొంటారా లేదా అనే విషయంపై స్పష్టత రావాల్సి ఉంది.మరోవైపు ట్రంప్-పుతిన్ భేటీని భారత్ స్వాగతించింది. ఇది యుద్ధ యుగం కాదంటూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేసే వ్యాఖ్యలను గుర్తు చేసుకుంటూ ఈ సమావేశానికి భారత్ మద్దతు ఇస్తోందని విదేశాంగ శాఖ పేర్కొంది. ఈ సమావేశం ఉక్రెయిన్‌తో జరుగుతున్న యుద్ధాన్ని ముగిస్తుందని ఆశాభావం వ్యక్తం చేసింది. జరగనున్న శిఖరాగ్ర సమావేశానికి మద్దతు తెలుపుతూ, ఈ ప్రయత్నాలకు సహకారం అందించడానికి భారత్ సిద్ధంగా ఉందని ఒక ప్రకటనను విడుదల చేసింది.

## కృష్ణా ప్రాజెక్టులకు భారీగా వరద..

### నాగార్జున సాగర్ గేట్లు ఎత్తివేత



**టీ మీడియా, ఆగష్టు 10,నాగార్జున సాగర్:** కృష్ణా బేసిన్‌లో పలు ప్రాజెక్టుల వరద కొనసాగుతున్నది. నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు భారీగా పెరిగిన వరద పెరిగింది. దాంతో అధికారులు ఎనిమిది గేట్లు ఐదు అడుగుల మేర ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం ఇన్‌ఫ్లో 65,842 క్యూసెక్కులు ఉండగా.. అవుట్ ఫ్లో 1.09లక్షల క్యూసెక్కులుగా ఉన్నది. పూర్తిస్థాయిలో పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా.. పూర్తిస్థాయి నిల్వ సామర్థ్యం 312 టీఎంసీలకు చేరింది. శ్రీశైలం జలాశయానికి క్రమంగా పెరుగుతున్న వరద పెరిగింది. ఇన్‌ఫ్లో 1,94,188 క్యూసెక్కులు.. అవుట్ లక్ష క్యూసెక్కులుగా ఉన్నది.పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు.. ప్రస్తుతం 880 అడుగులు మేర నీరుంది. పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 215 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం నీటి నిల్వ 191 టీఎంసీలుగా ఉన్నది. గతవారంలో భారీ వర్షాలకు ప్రాజెక్టులన్నీ జలకళను సంతరించుకున్నది. ఆ తర్వాత వర్షాలు తగ్గుముఖం పట్టడం అధికారులు జూరాల నుంచి సాగర్ వరకు జలాశయాల గేట్లను మూసివేశారు. ప్రస్తుతం మళ్లీ వర్షాలు కురుస్తుండడంతో ప్రాజెక్టులకు వరద కొనసాగుతున్నది. రాబోయే రోజుల్లోనూ వర్షాలు కురిసే అవకాశం ఉందన్న వాతావరణ హెచ్చరికల నేపథ్యంలో.. మరింత వరద పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.

## ధర్మపురిలో చిరుత కలకలం.



**మీడియా, ఆగస్టు 10,ధర్మపురి:** ధర్మపురి నుండి కమలాపూర్ రోడ్డులో గల పెట్రోల్ బంక్ సమీపంలో గల పోచంపంపు ఏరియాలో ఉన్న పంటపొలాల్లో చిరుతపులి కలకలం సృష్టించింది. రెండు, మూడు రోజుల నుండి ఈ ప్రాంతంలో చిరుత పులి సంచరిస్తున్నట్లుగా రైతులు గుర్తించి అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఫారెస్ట్ బీట్ అధికారి జీవన్, సిబ్బంది చిరుత తిరిగినట్లు రైతులు తెలిపిన ప్రదేశాలను ఆదివారం పరిశీలించారు. అయితే పొలాల గట్లపై, ఇటుకబట్టీల వద్ద చిరుత సంచారం అనవాళ్లు, కాలివేళ్ల ముద్రలను సేకరించారు. అయితే జంగపల్లి, పులి పిల్లులు కూడా దూరం నుండి చూస్తే చిరుత పోలికలతోనే ఉంటాయని, ఏదీ ఏమైనప్పటికీ ధర్మపురి, రామయ్యపల్లి, కమలాపూర్, నాగారం ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అటవీశాఖ అధికారులు హెచ్చరికలు జారీ చేశారు.

## ఇళ్లల్లోకి వర్షపు నీరు.

**-పట్టించుకోని పంచాయతీ అధికారులు**



**మీడియా, ఆగస్టు 10, సిరిసిల్ల :** రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం గండి లచ్చపేట గ్రామంలో ఆదివారం ఉదయాన్నే కురిసిన భారీ వర్షంతో ఇళ్లలోకి నీరు చేరాయి. గ్రామం లోని ప్రభుత్వ పాఠశాల ప్రాంతం లో ఉంటున్న వారి ఇళ్లలోకి వరద లా వచ్చి, ఇళ్లలోకి చేరడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని పేర్కొన్నారు. వర్షపు నీరు ఇంట్లోకి రావడంతో పిల్లలతో ఆరుబయటకు వచ్చారు.వర్షపు నీరు తో గత కొంత కాలంగా ఇబ్బందులు పడుతున్నా పంచాయితీ అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షపు నీరు ఇళ్లలోకి రావడంతో పిల్లలు, తాము జ్వరాల బారిన పడుతున్నామని, ఆరుబయటే ఉండాల్సిన పరిస్థితి నెలకొందని వాపోయారు. ఇళ్లలోకి పాములు, తెల్లు, విష పురుగులు ఇల్లోకి వస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంభందిత అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## అంబులెన్స్‌కు దారి లేక..

**-గర్భిణీని భుజంపై ఎత్తుకెళ్లి..**



**మీడియా, ఆగస్టు 10,నాగల్ గిద్దా :** అది ఓ తండా.. అక్కడివాసులకు ఏమైనా ఎమర్జెన్సీ తలెత్తితే వారు పడే పాట్లు వర్ణణాతీతం. అందుకు నిదర్శనమే తాజాగా వెలుగులోకి వచ్చిన ఓ దృశ్యం. నాగల్ గిద్ద సంగారెడ్డి జిల్లా నాగల్ గిద్దా మండలం మూన్యా నాయక్ తండాలో ఓ గర్భిణీ మహిళకు పురిటినొప్పులు వచ్చాయి. అయితే ఆమెను తీసుకెళ్లాలంటే మాత్రం అంబులెన్స్‌ను తీసుకురాలేని పరిస్థితి. ఎందుకంటే ఆ తండాకు కనీసం అంబులెన్స్ వెళ్లి వచ్చేందుకు కూడా దారి లేదు.ఇలాంటి పరిస్థితుల్లో పురిటినొప్పులతో బాధపడుతున్న ఆ మహిళను చేసేదేమి లేక కుటుంబసభ్యుడు ఆమెను రెండు కిలో మీటర్ల వరకు భుజం మీద ఎత్తుకెళ్లే క్రమంలో మార్గమధ్యలో ఆ మహిళ పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. అనంతరం తల్లీబిడ్డను వెంటనే అంబులెన్స్‌లో నారాయణఖేడ్ ఆస్పత్రికి తరలించారు. ఇక మరో మహిళకు ఇలాంటి పరిస్థితి రాకుండా ఉండేందుకు ఆ తండాకు రోడ్డు సౌకర్యం కల్పించాలని ఈ విషయం తెలిసిన వారందరూ కోరుకుంటున్నారు.

## ఏడుపాయలలో భక్తుల సందడి



**మీడియా, ఆగస్టు 10,పాపన్నపేట :** పవిత్ర పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వన దుర్గ భవాని సన్నిధిలో ఆదివారం భక్తుల సందడి నెలకొంది. వేసవి సెలవులు, ఆదివారం కావడంతో పెద్ద ఎత్తున భక్తులు తరలిరావడంతో పుణ్యక్షేత్రం కిటకిటలాడింది. సుదూర ప్రాంతాల నుంచి అమ్మవారి దర్శనం కోసం భక్తులు భారీగా తరలివచ్చారు.వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. పలు ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అమ్మవారికి ఒడి బియ్యం, కుంకుమార్చనలు, తలనీలాలు, బోనాలు సమర్పించారు.భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఆలయ ఈవో చంద్రశేఖర్, సిబ్బంది సూర్య శ్రీనివాస్, బ్రహ్మచారి, ప్రతాపరెడ్డి, బత్తిని రాజు, వారుణాచారి, నర్సింలు, నరేష్, యాదగిరి తదితరులు తగిన ఏర్పాట్లు చేశారు. పాపన్నపేట ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ తగిన బందోబస్తు చర్యలు చేపట్టారు.

## జూరాలకు పోటెత్తిన వరద.. 20 గేట్లు ఎత్తివేత



**టి మీడియా, ఆగస్టు 10,గద్వాల :** జూరాల జలాశయానికి ఆదివారం వరద పోటెత్తింది. గత రెండు రోజులుగా జూరాల ఎగువ ప్రాంతాన కురుస్తున్న వర్షాలకు తోడు కర్ణాటక జలాశయాల నుంచి భారీగా వరద నీరు విడుదల చేయడంతో ఆదివారం ఉదయం జూరాల జలాశయానికి 1,35,000 క్యూసెక్కుల వరద చేరింది. నీటి పారుదల శాఖ అధికారులు వరద నీటి నిర్వహణకు చర్యలు తీసుకున్నారు. 20 గేట్లు ఎత్తివేసి 1,26,110 క్యూసెక్కులను దిగువకు, విద్యుదుత్పత్తి కేంద్రాలకు 29,351 క్యూసెక్కులను విడుదల చేశారు. ప్రధాన కుడి కాలువకు 470, కోయిలసాగర్ పథకానికి 315 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.

## కల్వకుర్తి ఎత్తిపోతల కాలువకు గండి

**-నీటమునిగిన పొలాలుటి**



**మీడియా, ఆగస్టు 10,నాగర్‌కర్నూలు:** నాగరకర్నూల్ జిల్లాలోని వెల్దండ సమీపంలో కల్వకుర్తి ఎత్తిపోతల పథకండీ82 ప్రధాన కాలువకు గండి పడింది. వరత ప్రవాహం పెరగడంతో కాలువ తెగిపోయింది. దీంతో ఆ ప్రాంతంలో పొలాలు నీటమునిగాయి. కాగా, గత నెల 27న ఈ కాలువను స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి పరిశీలించారు.గత నెల 8న కల్వకుర్తి ఎత్తిపోతల పథక మోటార్లను గుట్టుచప్పుడు కాకుండా కాంగ్రెస్ సర్కార్ ప్రారంభించిన విషయం తెలిసిందే. కృష్ణానదికి వరద పోటెత్తిన నేపథ్యంలో కల్వకుర్తి పంప్‌హౌస్ మోటర్లను ఆన్ చేసి నీటిని ఎత్తిపోసి రైతుల పొలాలకు మళ్లించకుంటే కేసీఆర్ నాయకత్వంలో లక్షలాది మంది అన్నదాతలతో కలిసి మేమే మోటర్లను ఆన్‌చేస్తామని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు హెచ్చరిండంతో మొద్దు నిద్ర వీడిన ప్రభుత్వం హడావిడిగా నీటిని విడుదల చేసింది. అయితే సరిగ్గా నెల రోజుల్లోనే డీ82 ప్రధాన కాలువ తెలగిపోవడం గమనార్హం.

## బోనమెత్తిన ఆడపడుచులు.



**టీ మీడియా ,ఆగస్టు 10, పాలేరు ప్రతినిధి:** తిరుమలాయపాలెం మండలంలో కొక్కిరేణి పిండిప్రోలు , దమ్మాయిగూడెం గ్రామాలలో ఆడపడుసుల బోనాలతో మురిసిపోయింది. ఎక్కడ చూసినా ఆధ్యాత్మిక సంబరం వెల్లివిరిసింది.ముత్యాలమ్మ తల్లికి బోనం సమర్పించి భక్తజనం తరించిపోయారు. బోనం సమర్పించిన తమను చల్లగా చూడాలని, ఎలాంటి మహమ్మారి తమకు తగలకుండా కాపాడాలని అమ్మవారిని వేడుకున్నారు.ముత్యాలమ్మ తల్లి పండుగ అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముత్యాలమ్మ తల్లి గుడి దగ్గర తెలంగాణ సాంప్రదాయాలు ఉట్టిపడే విధంగా మహిళలు సాంప్రదాయ దుస్తులు ధరించి తమ ఇండ్లలో నుంచి బోనాలను ఎత్తుకుని సంతోషంగా అమ్మవారికి నైవేద్యం సమర్పించారు.చిన్న పెద్ద అనే తారతమ్యం లేకుండా చిన్నారులు సైతం బోనాలు ఎత్తుకుని ఆకర్షణగా నిలిచారు.

## నులిపురుగుల నివారణకు నడుము బిగిద్దాం

**డా లవకుమార్**



**టీ మీడియా, ఆగస్టు 10,ఎండపల్లి:** జాతీయ నులిపురుగుల నివారణ నిర్మూలన దినోత్సవం సందర్భంగా 1 సంవత్సరం నుంచి 19 సంవత్సరాల వయసు గల పిల్లలందరికీ కూడా ఆల్బెండజోల్ టాబ్లెట్ పంపిణీ జరుగుతుందని మండల వైద్యాధికారి డా లవకుమార్ తెలిపారు.నివారణ మాత్రలు అంగన్వాడి కేంద్రాలల్లో, ఆరోగ్య కేంద్ర సబ్ సెంటర్లో, ప్రతి ఆమ్ సెంటర్లో, ప్రతి ప్రైవేటు, గవర్నమెంట్ పాఠశాలల్లో కళాశాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇవ్వడం జరుగుతుందని,ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు మండల గ్రామస్థాయిఅధికారులందరు హజరై విజయవంతం చేయాలని కోరారు.

# సినీ కార్మికుల సమ్మె ఉద్ధృతం

## వందలాది మంది భారీ నిరసన



**టి మీడియా, ఆగస్టు 10, హైదరాబాద్ బ్యూరో:** టాలీవుడ్లో గత వారం నుంచి కొనసాగుతున్న సినీ కార్మికుల సమ్మె ఇప్పుడు కీలక మలుపు తిరిగింది. ఫిల్మ్ ఫెడరేషన్ నాయకులు ఫిల్మ్ ఛాంబర్ ప్రతినిధుల మధ్య పలుమార్లు చర్చలు జరిగినప్పటికీ, ఎటువంటి స్పష్టమైన పరిష్కారం దొరకకపోవడంతో ఉద్రిక్తత మరింత పెరిగింది. ఈ నేపథ్యంలో, కృష్ణానగర్లో 24 క్రాఫ్ట్ విభాగాలకు చెందిన వందలాది మంది కార్మికులు భారీ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.

**మాకు స్కిల్ లేదని ఎలా అంటారు**

ఈ నిరసనలో పలువురు నేతలు నిర్మాత టీజీ విశ్వప్రసాద్ తీరుపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఫైటర్స్ యూనియన్ ప్రతినిధులు మాట్లాడుతూ %-% "మాకు స్కిల్ లేదని ఎలా అంటారు? స్కిల్ లేకపోతే ఇంతకాలం వందల సినిమాల్లో ఎలా పని చేసాం?" అని ప్రశ్నించారు. తాము ఎటువంటి అనవసర ఒత్తిడి చేయడం లేదని, కానీ తమ కష్టానికి తగిన గుర్తింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వేతనాలు పెంచాలని అడిగితే కేసులు వేయడం సరికాదని వారు మండిపడ్డారు. "సినిమాల్లో వచ్చే లాభాల్లో వాటాలు అడగడం లేదు, కేవలం మా కష్టానికి సరిపడే వేతనం మాత్రమే కోరుతున్నాం" అని స్పష్టం చేశారు. ప్రస్తుతం ఈ సమ్మె కారణంగా అనేక సినిమా షుటింగ్లు నిలిచిపోయే పరిస్థితి ఏర్పడింది. పెద్ద సినిమాల నుంచి చిన్న బడ్జెట్ ప్రాజెక్టుల వరకు ప్రభావం చూపే అవకాశాలు కనబడుతున్నాయి. చర్చలు విఫలమైన ఈ దశలో, పరిశ్రమ భవిష్యత్తు ఎలా మలుపు తిరుగుతుందో చూడాలి.

**వేతనాల పెంపుపై డిమాండ్..**

ఫెడరేషన్ అధ్యక్షుడు అనిల్ వల్లభనేని మాట్లాడుతూ.. కార్మికులు గత మూడు ఏళ్లుగా వేతన పెంపు కోరికను వ్యక్తం చేస్తున్నప్పటికీ.. ఇప్పటి వరకు ఒక్కసారి కూడా జీతాలు పెంచలేదని ఆరోపించారు. ఏడాదికి కనీసం 10% పెంపు ఇవ్వాలని, ప్రస్తుతం 30% వేతన పెంపు చేస్తేనే పని తిరిగి ప్రారంభిస్తామని స్పష్టం చేశారు. విడతల వారీగా సిబ్బంది కేటగిరీ విభజించి పెంపు చేయాలనే నిర్మాతల ప్రతిపాదనను వారు తిరస్కరించారు. సమస్య పరిష్కారానికి ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని కార్మికులు డిమాండ్ చేశారు. మంత్రి కోమటిరెడ్డి, మెగాస్టార్ చిరంజీవి జోక్యం చేసుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. త్వరలోనే సీఎం రేవంత్ రెడ్డిని కూడా కలుస్తామని తెలిపారు. భవిష్యత్ కార్యాచరణపై నిర్ణయం తీసుకునే ముందు.. మరోసారి ఛాంబర్తో చర్చలకు హాజరవుతామని, కానీ డిమాండ్లు నెరవేరే వరకు వెనక్కి తగ్గబోమని స్పష్టం చేశారు.

**సినీ షుటింగ్లపై ప్రభావం..**

ప్రస్తుతం ఈ సమ్మె కారణంగా అనేక సినిమా షుటింగ్లు పూర్తిగా నిలిచిపోయాయి. పెద్ద సినిమాలు, చిన్న బడ్జెట్ ప్రాజెక్టులు అన్నీ ప్రభావితమవుతున్నాయి. అయితే సినిమాల్లో వచ్చే లాభాల్లో వాటాలు అడగడం లేదు, కేవలం మా కష్టానికి తగిన వేతనం మాత్రమే కోరుతున్నాం" అని కార్మికులు స్పష్టం చేశారు.

**కండిషన్లు అప్లయ్..**

చర్చించుకుని సమస్యలు పరిష్కరించుకుంటూ వచ్చాం. ఇప్పుడు వచ్చిన సమస్యను కూడా తీర్చేందుకు సిద్ధంగా ఉన్నాం. కానీ, కార్మికులు కోరుకున్న 30 శాతం పర్సంటేజీ మాకు అనుకూలంగా లేదు. మా కండిషన్స్ వాళ్లు ఒప్పుకుంటే వేతనాలు పెంచడానికి మేము రెడీగా ఉన్నాం. రోజుకు రూ.నాలుగైదు వేలు తీసుకునే వారికి పెంచడం సాధ్యం కాదు" అని చెర్రీ తెలిపారు. హైదరాబాద్లో ఉన్న ఖర్చులను పరిగణనలోకి తీసుకుని రోజుకు రూ.2 వేలు లోపు తీసుకునే సినీ కార్మికుల వేతనాలు పెంచడానికి సిద్ధంగా ఉన్నామని ఆయన పేర్కొన్నారు. మూడు విడతల్లో వేతనాలు పెంచుతామన్నారు. రోజుకు రూ.2 వేలు లోపు ఆదాయం ఉన్నవారికి మొదటి సంవత్సరం 15 శాతం, రెండో ఏడాది 5 శాతం, మూడో సంవత్సరం మరో 5 శాతం పెంచేలా నిర్ణయం తీసుకున్నామని వివరించారు. అలాగే రోజుకు రూ.వెయ్యి రూపాయలు తీసుకునే సినీ కార్మికులకు మొదటి సంవత్సరం 20 శాతం, రెండో ఏడాది ఏమీ లేకుండా మూడో సంవత్సరం 5 శాతం పెంచుతాం' అని చెప్పారు.

**చిన్న బడ్జెట్ సినిమాలకు మినహాయింపు**

నిర్మాత దామోదర్ ప్రసాద్ మాట్లాడుతూ చిన్న బడ్జెట్ సినిమాలకు పాత వేతనాల చెల్లింపు కొనసాగుతుందన్నారు. కార్మికులు డిమాండ్ చేసినట్లుగా చిన్న నిర్మాతలు వేతన పెంపు భారాన్ని భరించలేని పరిస్థితుల్లో ఉన్నారని, ఈ నేపథ్యంలో వారికి మినహాయింపు ఇచ్చామని చెప్పారు. ఈ సమావేశంలో నిర్మాతలు మైత్రీ నవీన్, విశ్వప్రసాద్, నాగవంశీ, సుధాకర్ చెరుకూరి, రాధామోహన్, సాహు గారపాటి, ఎస్కెఎన్, బాపినీడు తదితరులు పాల్గొన్నారు.

**నేనెవరినీ కలవలేదు: చిరంజీవి**

సినీ కార్మికుల వేతనాల పెంపు విషయమై తనను ఎవరూ కలవలేదని, తాను కూడా ఎవరినీ కలవలేదని నటుడు చిరంజీవి తెలిపారు. సినీ కార్మికులు కొందరు శనివారం తనను కలిశారంటూ వచ్చిన వార్తల్లో నిజం లేదని 'ఎక్స్' లో ఆయన పోస్ట్ చేశారు. "ఫిల్మ్ ఫెడరేషన్ సభ్యులమని చెప్పుకుంటున్న కొంతమంది వ్యక్తులు మీడియాలోకి వెళ్లి నేను వారిని కలిసినట్లు, 30 శాతం వేతన పెంపు వంటి డిమాండ్లను అంగీకరించినట్లు తప్పుడు ప్రకటనలు చేయడం నా దృష్టికి వచ్చింది. ఫెడరేషన్‌కి చెందిన ఎవరినీ నేను కలవలేదు. ఇది పరిశ్రమ మొత్తానికి సంబంధించిన విషయం. ఇలాంటి సమస్యలకు ఏకపక్షంగా హామీ ఇవ్వడం లేదా పరిష్కారం చూపడం సాధ్యం కాదు. తెలుగు చిత్ర పరిశ్రమలో ఫిల్మ్ చాంబరే అగ్ర సంస్థ. అన్ని వర్గాలతో చర్చలు జరిపి న్యాయసమ్మతమైన పరిష్కారానికి రావడం చాంబర్ సమిష్టి బాధ్యత. అంతవరకు గందరగోళం సృష్టించే ఉద్దేశంతో చేసిన ఇలాంటి నిరాధారమైన ప్రకటనలను ఖండిస్తున్నా" అని చిరంజీవి పేర్కొన్నారు.

## శ్రీ తిరుమల నర్సింగ్ హెూమ్ హాస్పటల్ ప్రారంభం



**టీ మీడియా ఆగస్టు 10, ముదిగొండ :** వెంకటగిరి క్రాస్ రోడ్ నందు పసుపులేటి లక్ష్మీ దేవేంద్రం వారి శ్రీ తిరుమల నర్సింగ్ హెూమ్ హాస్పటల్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు మరియు మరొక చైర్మన్ హరినాథ్ బాబు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాల దుర్గాప్రసాద్ ముదిగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మినేని రమేష్ బాబు, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఆయన నరసింహారావు ప్రచార కమిటీ చైర్మన్ మట్టా రవీందర్ రెడ్డి మాజీ ఎంపీటీసీ సభ్యులు చిమ్మసత్తి ఎల్లయ్య బీసీ సెల్ అధ్యక్షులు పల్లపాటి కృష్ణ బిక్షాల బిక్షం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మేడిపల్లి సొసైటీ చైర్మన్ సామినేని వెంకటయ్య ముదిగొండ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అయోధ్య కుటుంబసభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే



**టి మీడియా, ఆగస్టు 10, పినపాక ప్రతినిధి:** సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ బొల్లోజు అయోధ్య చారి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, ఆదివారం పినపాక శాసనసభ్యుడు పాయం వెంకటేశ్వర్లు మృతుడి స్వగ్రామం రామానుజవరం వెళ్లి, మృతుడి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,సిపిఐ పార్టీ మండల కార్యవర్గ సభ్యులు,వివిధపార్టీల మాజీ ప్రజాప్రతినిధులు,మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు, యువజన కాంగ్రెస్ శ్రేణులు, ఎస్సీ, ఎస్టీ,మైనార్టీ సంఘాల ప్రతినిధులు,పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## గంగమ్మ గుడి నిర్మాణానికి శంకుస్థాపన





**టీ మీడియా,ఆగస్టు10,సింగరేణి (కారేపల్లి):** ఖమ్మం జిల్లా సింగరేణి మండల పరిధిలోని లింగం బంజరలో ఆదివారం గంగమ్మ తల్లి గుడి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అదే గ్రామానికి చెందిన రేళ్ల సత్యనారాయణ ఆలయ నిర్మాణానికి స్థలాన్ని వితరణగా ఇచ్చారు.ప్రముఖ పురోహితుడు గోదావరి ఈశ్వర శాస్త్రి ఆధ్వర్యంలో బంజర తుమ్మలకుంట ప్రాంగణంలో నూతనంగా నిర్మించనున్న గంగమ్మ తల్లి గుడి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అంతకుముందు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ నిర్మాణానికి శిలాఫలకాన్ని ఆవిష్కరించి భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో గంగమ్మ తల్లి గుడి చైర్మన్ పురం అంజయ్య, కమిటీ సభ్యులు బడుగుల శీను,పురం రామరాజు,బడుగుల చిన్న లింగయ్య,భాష్యం కృష్ణ,భాష్యం రామారావు,మొగిలిచర్ల రాంబాబు,యాదవ కుల సంఘం పెద్దలు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



## పల్లెల లో ఘనంగా ముత్యాలమ్మ బోనాలు

**టీ మీడియా,ఆగస్టు 10, సింగరేణి (కారేపల్లి):** కారేపల్లి మండల పరిధిలోనీ విశ్వనాథపల్లి, ఎర్రబోడు గ్రామాలలో ఆదివారం గ్రామస్తులు ముత్యాలమ్మ తల్లికి బోనాలు సమర్పించు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పంటలు సమృద్ధిగా పండాలని, పశుపక్షాదులకు ఎలాంటి విపత్తు రావద్దని కోరుకుంటూ గ్రామ దేవతలకు కుల మతాలకతీతంగా గ్రామస్థులు బోనాలు సమర్పించారు. మహిళలు పెద్ద సంఖ్యలో ఊరేగింపుగా తరలివచ్చి బొడ్రాయి (నా బీశిల) వద్దా పూజలు నిర్వహించారు. అనంతరం భారీ ప్రదర్శనగా ముత్యాలమ్మ తల్లి ఆలయ వద్దకు చేరుకొని ముత్యాలమ్మ తల్లి కి బోనాలు తో నైవేద్యం సమర్పించారు. అనంతరం అమ్మవారికి మొక్కిన మొక్కులను చెల్లిస్తూ మేకపోతులు, కోళ్లు కోసి తమ భక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, తో పాటు మరి కొంత మంది గ్రామస్తులు పెద్ద సంఖ్య పాల్గొన్నారు.



## ఘనంగా బోనాల జాతర


**ఆటపాటలతో సందడి చేసిన చిన్నారులు, గ్రామస్తులు**



**టీ మీడియా ఆగస్టు 10, ముదిగొండ**

మండలంలోని వెంకటాపురం గ్రామంలో ఆదివారం బోనాల జాతర ముత్యాలమ్మ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కమిటీ సభ్యులు ఉదయం నుంచే ఊరంతా తోరణాలతో అలంకరించి, జాతర ఉత్సవాలు మొదలుపెట్టారు. గ్రామస్తులంతా అంగన్వాడీ కేంద్రం దగ్గర కల ముత్యాలమ్మ గుడి వద్దకు చేరుకుని అమ్మవారికి మొక్కులు సమర్పించారు. అనంతరం మహిళలు అందరూ కలిసి డీజే పాటలకు డాన్సు వేస్తూ ఊరంతా కలియ తిరిగారు. ఆటపాటలతో సందడి చేశారు. అనంతరం ఊరి బయట ఉన్న ముత్యాలమ్మ గుడి వద్దకు చేసుకుని బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ముత్యాలమ్మ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ని సత్కరించిన బిఆర్ఎస్ నాయకులు



**టి మీడియా, ఆగస్టు 10 ,పెబ్బేరు:** ఉదయం 11:30 గంటలకు బిఆర్ఎస్ పార్టీ నూతన ప్రధాన కార్యదర్శి గా ఎన్నికైన సందర్భంగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ని పెబ్బేరు బైపాస్ ఆనంద్ హెూటల్ దగ్గర మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారుఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పెబ్బేరు పట్టణ అధ్యక్షులు వి దిలీప్ కుమార్ రెడ్డి పెబ్బేరు మాజీ మున్సిపల్ చైర్మన్ మేకల కర్రే స్వామి యాదవ్ బిఆర్ఎస్ నాయకులు సొప్పరి బీచ్ పల్లి పెద్దింటి వెంకటేష్ ఎద్దుల సాయినాథ్ పెబ్బేరు మున్సిపల్ మాజీ కౌన్సిలర్ చిన్న ఎల్లారెడ్డి మేకల ఎల్లయ్య గొడుగు శాంతన్న శివ శంకర్ గౌడ్ వార్డు సభ్యులు గోనెల సహదేవుడు శేఖరాచారి రఘు వేణు చింతకాయల వెంకటేష్ ఎద్దుల వెంకటేష్ అఖిల్ బజార్ బాలకృష్ణ బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం కార్యకర్త పోతురాజు పుల్లయ్య మృతి

**నివాళులు అర్పించిన నేత**





**టీ మీడియా,ఆగస్టు 10, సింగరేణి (కారేపల్లి):** కారేపల్లి మండలం ఉసిరికాయలపల్లికి చెందిన సిపిఐ(ఎం) సీనియర్ కార్యకర్త పోతురాజు పుల్లయ్య(40) ఆదివారం మృతి చెందారు. గత మూడు సంవత్సరాలుగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న పోతురాజు పుల్లయ్య పరిస్థితి విషమించి మృతి చెందాడు. ఆయన మృతదేహాన్ని సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే నరేంద్ర, దాసరి మల్లయ్య, మాజీ సర్పంచ్ బానోతు బన్సీలాల్ సందర్శించి మృతదేహంపై పార్టీ పతాకాన్ని ఉంచి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్ర, భూస్వామ్యులకు నిర్బంధాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు కొనసాగిన ఈ ప్రాంతంలో అమరజీవుల బాటలో పోతురాజు కుటుంబం నడిచిందన్నారు. తండ్రి పోతురాజు కోటయ్య పార్టీ సభ్యుడుగా తదుపరి పుల్లయ్య పార్టీ సభ్యుడుగా, శాఖ కార్యదర్శిగా పార్టీ అభివృద్ధికి ప్రజాప్రతినిధులకు గెలుపుకు ఎనలేని కృషి చేశారని కొనియాడారు. నమ్మిన సిద్ధాంతం కోసం పోతురాజు పుల్లయ్య కడవరకు పోరాడారని ఆయన మృతి కుటుంబానికే కాక పార్టీకి కూడా తీరని లోటన్నారు. పుల్లయ్య ఆశయ సాధనకు కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. మృతునికి భార్య దేవి ఇద్దరు కుమారులు ఉన్నారు. ఈకార్యక్రమంలో పార్టీ మండల నాయకులు వజ్జా రామారావు, శాఖ కార్యదర్శులు తేజావత్ చందర్, దాసరి సైదులు, నాయకులు పచ్చిపాల రమేష్, వెంకన్న, నరసయ్య, మాజీ ఎంపిటిసి గడ్డం వెంకటేశ్వర్లు, మూడు మోహన్. జాల సాంబ, మృతుడి సోదరులు సైదులు, నాగార్జున్ అంతిమయాత్రలో బంధుమిత్రులు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ సంఘాల నాయకులతో ఎమ్మెల్యేభేటీ



**టీ మీడియా ,ఆగస్టు 10 ,పెబ్బేరు** :పెబ్బేరులో విశ్రాంత ఉద్యోగుల సంఘము మండల అధ్యక్షులు రిటైర్డ్ హెచ్ ఎం గుండ్రాతి ఎల్లన్న గౌడ్ నివాసంలో ఏర్పాటు చేసిన భేటీలో పాల్గొన్న వనపర్తి ఎమ్మెల్యే శ్రీ తూడి మేఘా రెడ్డి దృష్టికి ఉపాధ్యాయుల పెండింగ్ బకాయిల చెల్లింపు ఉపాధ్యాయుల హెల్త్ స్కీమ్ విద్యార్థులకు పాఠ్య పుస్తకాలతో పాటుగా స్కూల్ బ్యాగ్ లు అందచేయాలని పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణం మధ్యాహ్న భోజన పథకం కార్మికుల జీత,భత్యాల పెంపు తదితర ప్రధాన అంశాలను, సంఘాల నాయకులు ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకువచ్చారు. అందుకు సానుకులనగా స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ కచ్చితంగా పై సమస్యలు పరిష్కారం చేస్తామనవిద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం ప్రధానోపాధ్యాయునిగా రిటైర్డ్ అయి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఎమ్మెల్యే గుండ్రాతిఎల్లన్నగౌడ్నిశాలువాతో ఘనంగాసత్కరించి, అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఈశ్వర్ రెడ్డి, నరసింహ గౌడ్,దుర్గా ప్రసాద్, ఖాజా మైనొద్దీన్, శివ శంకర్ యాదవ్,రాఘవేందర్ రెడ్డి దయానంద్,చిన్న రాముడు,బాషా జి.రవి,రాజు తదితరులు పాల్గొన్నారు.

## పై చదువుల కోసం మాజీ ఎమ్మెల్యే ఆర్థిక సహాయం



**టీ మీడియా ,ఆగస్టు 10 ,పాలేరు ప్రతినిధి** :తిరుమలాయపాలెం మండలం చంద్రు తండా గ్రామానికి చెందిన బోడ రవి కుమారుడు బోడ శ్రీకాంత్ మరియు బానోత్ వీరన్న కుమారుడు బానోత్ హరిచంద్ర ప్రసాద్ లు ఇతర రాష్ట్రాలకు పై చదువుల కోసం వెళ్లేందుకు, చంద్రు తండా మాజీ సర్పంచ్ బోడ మంచా నాయక్ బిఆర్ఎస్ పార్టీ తిరుమలాయపాలెం మండలం అధ్యక్షులు శ్రీ భాషబోయిన వీరన్న సిఫారసు మేరకు విషయం తెలుసుకున్న పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి ఒక్కొక్క విద్యార్థికి రూ 20,000/- చొప్పున ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే విద్యార్థులు మంచి స్థాయికి చేరుకుని సమాజానికి ఉపయోగపడాలని ఆకాంక్షిస్తూ, తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయిలోకి ఎదిగి మంచి పేరు తీసుకురావాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు శ్రీ భాషబోయిన వీరన్న మండల పార్టీ కార్యదర్శి శ్రీ దేవరం దేవేందర్ రెడ్డి, మండల పార్టీ ఉపాధ్యక్షుడు శ్రీ బానోత్ రవి, మండల మైనార్టీ అధ్యక్షులు షేక్ చందు, మండల నాయకులు కొప్పుల ఉపేందర్ రెడ్డి, పైనంపల్లి మాజీ ఎంపీటీసీ ధారావత్ శంకర్ నాయక్, బానోత్ రవి, సంకీర్తనరెడ్డి, మల్లయ్య,చంద్రుతండా మాజీ సర్పంచ్ బోడ మంచా నాయక్, చంద్రుతండా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు అండగా కందాళ



**టీ మీడియా ,ఆగస్టు 10 ,పాలేరు ప్రతినిధి** :ఖమ్మం రూరల్ మండలం అరేంపుల గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్త హారికట్ల వీరబాబు ఇటీవల కాలం లో రోడ్డు ప్రమాదం లో మృతి చెందినరు విషయం తెలుసుకున్న పాలేరు మాజీ శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి వారి కుటుంబ తో మాట్లాడి ఆ కుటుంబానికి అండగా ఉంటానని మాట ఇచ్చినారు తక్షణ సహాయం కింద 100000/-ఆర్థిక సహాయం అందించినరు పార్టీ లో పనిచేసే ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని కందాళ ఉపేందర్ రెడ్డి అన్నారు. వీరబాబు కుటుంబానికి ఏ కష్టం వచ్చినా కందాల ఇంటి తలుపు ఎప్పుడు తెరిచే ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, ముత్యం కృష్ణారావు, ఏదులాపురం సొసైటీ చైర్మన్ లక్ష్మణ్ నాయక్, ఆరెంపుల బిఆర్ఎస్ పార్టీ నాయకులు చుంచు నారాయణ, బండి సతీష్, ఏదులాపురం మున్సిపాలిటీ నాయకులు, వెంపటి ఉపేందర్, బానోత్ కృష్ణ, గడ్డం వీరన్న, తదితరులు పాల్గొన్నారు.

## రైతు భీమా కోసం రైతులు దరఖాస్తులు




**టీ మీడియా ,ఆగస్టు 10 ,కొణిజర్ల:** మండల పరిధిలో భూమి పాసుబుక్స్ 2025 జూన్ 5 తారి కు లోపు కొత్తగా వచ్చిన పాసుబుక్స్ ఎవరు అయితే 18 నుండి 59 సంవత్సరాల లోపు వుంటారో వారు కి మాత్రమే రైతు భీమా వర్తిస్తుంది, సంవత్సరం 1966 ఆగస్టు 14 నుండి సంవత్సరం 2007 ఆగస్టు 14 లోపు పుట్టి ఉండాలి, పుట్టిన తేది ఆధార్ కార్డు ప్రామాణికంగా మాత్రమే తీసుకుంటారు . కొత్తగా పాసుబుక్ వచ్చిన 59 సంవత్సరాలలోపు వున్నా ప్రతి రైతు రైతు భిమా కు మీ క్లస్టర్ ఏఇవో లని కలిసి రైతు భిమా చేసుకోగలరు ఏవో బాలాజీ తెలిపారు. దీనికి సంబంధించిన వచ్చే టప్పుడు ప్రతి రైతు 1) పాసుబుక్ గ్జిరోక్స్ 2) ఆధార్ కార్డు 3) నామిని ఆధార్ కార్డు 4) అప్లికేషన్ రైతు భీమా ఎవరు చేసుకోవాలి అనుకుంటారో వారు మాత్రమే ఏఇవో ల దెగ్గరకు వచ్చి రిజిస్టర్ లో సంతకం చేసి వెళ్ళాలి అని అన్నారు. ఎవరి అప్లికేషన్ వారు మాత్రమే తీసుకొని రాగలరు అని .రైతు భీమా చేసుకోవటానికి చివరి తేది ఆగస్టు 13 తారీకు కావునా పైన చెప్పిన పత్రాలు తీసుకొని మీ క్లస్టర్ ఏఇవో లను కలిసి భీమా చేసుకోగలరు వివరించారు. ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు అందుబాటులో వుంటారు అని తెలిపారు.

## చిన్నారి తల్లిదండ్రులను ఓదార్చిన ఎమ్మెల్యే



**టీ మీడియా ఆగస్టు ,10 కామేపల్లి:**మండలంలోని పడితాపురం గ్రామంలో ఆదివారం నాడు పలు కార్యక్రమాలలో ఎమ్మెల్యే కొమరం కనకయ్య, మాజీ జడ్పీటీసీ, డీసీసీబీ డైరెక్టర మల్లి బాబు యాదవ్. ఇటీవల మరణించిన వారి కుటుంబాలను పరామర్శించారు. కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన బాదావత్ నాగరాజు కుమారుడుజయంత్ రుషి(2) బుధవారం నాడు ఆడుకుంటూ ప్రమాదవశాత్తు నీటి సంపులో పడి మరణించడం తో జరిగిన ఐదవ రోజు కార్యక్రమానికి ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యతో పాటు మల్లి బాబు యాదవ్ పాల్గొని బాలుని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అతి చిన్న వయసులో బాలుడు మరణించడం తల్లిదండ్రులకు తీరని శోకాన్ని మిగిలించిందని, ఆ లోటు పూడ్చలేనిదని, భగవంతుడు వారి దుఃఖాన్ని తట్టుకునే మనోధైర్యం దేవుడు ప్రసాదించాలని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు , జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ పతే మహమ్మద్, బానోతు నరసింహ నాయక్, మేకల మల్లిఖార్జున్ రావు, గుజ్జర్లపూడి రాంబాబు మరియు బంధుమిత్రులు తదితరులు భారీగా పాల్గొన్నారు

## రైతు బీమా దరఖాస్తుల స్వీకరణ



**టీ మీడియా ఆగస్టు 10, ముదిగొండ** మండల పరిధిలో భూమి పాసుబుక్స్ 2025 జూన్ 5 తారి కు లోపు కొత్తగా వచ్చిన పాసుబుక్స్ ఎవరు అయితే 18 నుండి 59 సంవత్సరాల లోపు వుంటారో వారు కి మాత్రమే రైతు భీమా వర్తిస్తుంది, సంవత్సరం 1966 ఆగస్టు 14 నుండి సంవత్సరం 2007 ఆగస్టు 14 లోపు పుట్టి ఉండాలి, పుట్టిన తేది ఆధార్ కార్డు ప్రామాణికంగా మాత్రమే తీసుకుంటారు . కొత్తగా పాసుబుక్ వచ్చిన 59 సంవత్సరాలలోపు వున్నా ప్రతి రైతు రైతు భిమా కు మీ క్లస్టర్ ఏఇవో లని కలిసి రైతు భిమా చేసుకోగలరు ఏవో ఎస్.సరిత తెలిపారు. దీనికి సంబంధించిన వచ్చే టప్పుడు ప్రతి రైతు 1) పాసుబుక్ గ్జిరోక్స్ 2) ఆధార్ కార్డు 3) నామిని ఆధార్ కార్డు 4) అప్లికేషన్ రైతు భీమా ఎవరు చేసుకోవాలి అనుకుంటారో వారు మాత్రమే ఏఇవో ల దెగ్గరకు వచ్చి రిజిస్టర్ లో సంతకం చేసి వెళ్ళాలి అని అన్నారు. ఎవరి అప్లికేషన్ వారు మాత్రమే తీసుకొని రాగలరు అని .రైతు భీమా చేసుకోవటానికి చివరి తేది ఆగస్టు 13 తారీకు కావునా పైన చెప్పిన పత్రాలు తీసుకొని మీ క్లస్టర్ ఏఇవో లను కలిసి భీమా చేసుకోగలరు వివరించారు. ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు అందుబాటులో వుంటారు అని తెలిపారు.

# అంకితభావంతో పనిచేస్తున్న డిజెఎఫ్



### జిల్లా అధ్యక్షులు గంధం రవికుమార్

**టీ మీడియా ,ఆగస్టు 10, వనపర్తి ప్రతినిధి** :వర్కింగ్ జర్నలిస్టుల హక్కుల సాధనకు నిజాయితీగా అంకితభావంతో పనిచేస్తున్న ఏకైక యూనియన్ డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (డి జె ఎఫ్) అని డి జె ఎఫ్ వనపర్తి జిల్లా అధ్యక్షులు గంధం రవి కుమార్ అన్నారు. ఆదివారం డీజేఎఫ్ 5వ మహాసభ పెద్దపల్లిలో నిర్వహించారు. ఈ మహా సభలో ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు హాజరై జనం పవర్ పత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్.అర్.కే గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ చైర్మన్ %డ% జనం పవర్, వాస్తవం పేపర్ వ్యవస్థాపకులు, డిజేఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి బండారి మారుతి , ప్రధాన సంపాదకులు,డీజేఎఫ్ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు మనసాని కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కేంద్రానికి చెందిన జనం పవర్ జిల్లా సాఫ్ట్ రిపోర్టర్గంధం రవికుమార్ ను డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (డీజేఎఫ్) జిల్లా అధ్యక్షులుగా ఎన్నుకున్నారు. అనంతరం శాలువాతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం కావాలంటే పెన్నులే గన్నులై గర్జించాలని అన్నారు. వర్కింగ్ జర్నలిస్టుల హక్కుల సాధనకు అలుపెరుగని పోరాటం చేస్తుంది. చిన్న, పెద్ద పత్రికల తారతమ్యం లేకుండా ఆక్రిడిటేషన్ల తో సంబంధం లేకుండా వర్కింగ్ జర్నలిస్టుల హక్కులకై పోరాడుతున్నఏకైక యూనియన్ డి జె ఎఫ్ అని అన్నారు. పాత్రికేయులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై ఎప్పటికప్పుడు యూనియన్ ద్వారా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తున్నామని అన్నారు. పాదయాత్రలు, నిరాహార దీక్షలతో సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేస్తున్న సంస్థ డి జె ఎఫ్ అని అన్నారు. వర్కింగ్ జర్నలిస్టుల కుటుంబాలకు కేజీ టు పీజీ వరకు ఉచిత విద్య, ఉచిత వైద్యం, హెల్త్ కార్డుల జారీ, ఇన్సూరెన్స్ లాంటి ప్రధాన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తున్నామని అన్నారు. ప్రభుత్వం జర్నలిస్టుల న్యాయమైన కోరికలను తీర్చే వరకు డీజేఎఫ్ పోరాటం ఆగదని అన్నారు. పాత్రికేయులకు ఇళ్లు, ఇళ్ల స్థలాలు, 60 సంవత్సరాలు నిండిన పాత్రికేయులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో పాత్రికేయులకు ప్రాధాన్యత కల్పించాలన్నారు. విధి నిర్వహణలో ప్రమాదాలకు గురై అంగవైకల్యం కలిగిన వారికి, చనిపోయిన వారి కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని అన్నారు. బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ జర్నలిస్టులకు ప్రకటించిన రాయితీలు, పథకాలను తెలంగాణ ప్రభుత్వం అమలు చేయాలని అన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఫోర్త్ ఎస్టేట్ గా పనిచేస్తున్న పత్రిక రంగంలోని పాత్రికేయులకు పత్రిక సంస్థలు జారీ చేసిన ఐడి కార్డులను ప్రామాణికంగా తీసుకొని ప్రభుత్వ పథకాలు అమలు చేయాలని కోరారు. పేదరికంలో మగ్గుతున్న జర్నలిస్టుల కుటుంబాలను తక్షణమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు పది లక్షల ఇన్సూరెన్స్ కల్పిస్తున్న ఏకైక సంఘం డీజేఎఫ్ అని, డిజేఎఫ్ సంఘం బలోపేతానికి, జర్నలిస్ట్ ల అభివృద్ధికి జిల్లా అధ్యక్షునిగా నా వంతు సహకారం అందిస్తానని గంధం రవికుమార్ తెలిపారు.

# భారత్‌లో విదేశీ విద్య

- మన దేశంలో విదేశీ వర్సిటీలుఏర్పాటు
- తరగతులు ప్రారంభించిన రెండు విశ్వవిద్యాలయాలు

**టి మీడియా, ఆగస్టు 10, హైదరాబాద్ బ్యూరో:** దేశంలో క్యాంపస్‌ల ఏర్పాటుకు విదేశీ యూనివర్సిటీలు పెద్ద సంఖ్యలో ముందుకు వస్తున్నాయి. ఇంతవరకు మొత్తం 14 యూనివర్సిటీలకు యూజీసీ పచ్చజెండా ఊపింది. వాటిలో ఐదింటికి ఇటీవలే కేంద్ర విద్యాశాఖ 'లెటర్ ఆఫ్ ఇంటెంట్' జారీ చేసింది. వీటిలో రెండు యూనివర్సిటీలు గత విద్యా అనుమతి పొందిన విదేశీ వర్సిటీలు,

### క్యాంపస్‌లు ఏర్పాటు చేసే నగరాలు

| విశ్వవిద్యాలయం | దేశం | నగరం |
|---|---|---|
| యూనివర్సిటీ ఆఫ్ సౌతాంప్టన్ | యూకే | గురుగ్రామ్ |
| యూనివర్సిటీ ఆఫ్ లివర్‌పూల్ | యూకే | బెంగళూరు |
| యూనివర్సిటీ ఆఫ్ బ్రిస్టల్ | యూకే | ముంబయి |
| యూనివర్సిటీ ఆఫ్ యార్క్ | యూకే | ముంబయి |
| యూనివర్సిటీ ఆఫ్ అబెర్డీన్ | యూకే | ముంబయి |
| ఐఈడీ డిజైన్ ఇన్‌స్టిట్యూట్ | ఇటలీ | ముంబయి |
| ఇల్లినోయీ ఇన్‌స్టిట్యూట్ | అమెరికా | ముంబయి |
| లా ట్రోబ్ యూనివర్సిటీ | ఆస్ట్రేలియా | బెంగళూరు |
| విక్టోరియా యూనివర్సిటీ | ఆస్ట్రేలియా | దిల్లీ (ఎన్‌సీఆర్) |
| యూనివర్సిటీ ఆఫ్ వెస్టర్న్ | సిడ్నీ | గ్రేటర్ నోయిడా |
| వెస్టన్ ఆస్ట్రేలియా యూనివర్సిటీ | చెన్నై, | ముంబయి |
| డైకిన్, వోల్లోంగాంగ్ వర్సిటీలు | ఆస్ట్రేలియా | గాంధీనగర్ గిఫ్ట్ |

## మున్సిపల్ సిబ్బందికి రేయిన్ కోటులను పంపిణీ





**టీ మీడియా ,ఆగస్టు 10, పెబ్బేరు** :పట్టణ కేంద్రంలో ఎండి అఫ్రోజ్ యువసేన సభ్యుల ఆధ్వర్యంలో వర్షాకాలం సందర్భంగా కష్టపడి మున్సిపాలిటీని శుభ్రపరిచే మున్సిపాలిటీ కార్మికులకు రెయిన్ కోర్టుల పంపిణీ కార్యక్రమాన్ని అఫ్రోజ్ యువసేన సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగిందిఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎం.డి అఫ్రోజ్ ఎంఐఎం పార్టీ పెబ్బేరు మండల అధ్యక్షులు రేయిన్ కోర్టులను పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ మున్సిపాలిటీ కార్మికులు చేస్తున్న పనులను ప్రశంసిస్తూ వారు చేస్తున్న పని కొందరికి తక్కువగా అనిపించవచ్చు కానీ పట్టణాన్ని అద్దంలా చూసుకునే బాధ్యతను వారి విదిగా చేయడం చిన్న పిల్లలను శుభ్రం చేసుకోవడంలో తల్లిదండ్రులు ఏ విధంగా కృషి చేస్తారో ఈ మునిసిపాలిటీ పట్టణాన్ని కూడా శుభ్రపరచడంలో తల్లిదండ్రుల పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు వారికి రైన్ కోర్టును అందజేస్తూ వారి యోగక్షేమాల గురించి తెలుసుకోవడం జరిగింది హర్షం వ్యక్తం చేసిన మున్సిపల్ సిబ్బందిఇట్టి కార్యక్రమంలో అవాజ్ కమిటీ రాష్ట్ర కమిటీ మెంబర్ ఖాజా , ఎంఐఎం పార్టీ పెబ్బేరుమండల ఉపఅధ్యక్షుడు జాకీర్, ఎంఐఎం పార్టీ ఎస్సి సెల్ అధ్యక్షుడు జయరాజ్ గారు జనరల్ సెక్రెటరీ అమెర్, జాయింట్ సెక్రటరీ మస్తాన్,సలాం, అంజి, మధు, మున్సిపల్ కార్మికుల సంఘం అధ్యక్షుడు ఆయుబ్, బక్కన, రాజు, ఇర్ఫాన్, తదితరులు పాల్గొన్నారు.

## రైతు బీమా దరఖాస్తుల స్వీకరణ




**టీ మీడియా ఆగస్టు 10 కామేపల్లి:** కామేపల్లి మండల పరిధి లోని గ్రామపంచాయతీ కార్యాలయలలోరైతు బీమా పథకానికి సంబంధించి కొత్తగా పాస్ బుక్ పొందిన రైతులు యొక్క వివరాలు మరియు 59 సంవత్సరాల కంటే ఎక్కువగా ఉన్న వారి యొక్క ఇన్నిలిజిబుల్ రైతుల పేర్లు ఉన్న లిస్టులు ఇవన్నీ అంటించి రైతులను ఒకసారి ఆ యొక్క లిస్టులను వెరిఫై చేసుకోవాల్సిందిగా తెలియజేయునైనది. ఈ యొక్క కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి బి తారా దేవి పుణ్యకల్ క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి జి ఉష కొమ్మినేని పల్లి క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి బి. భాస్కర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాలోతు భావుసింగ్, రైతులైన భుక్య బీమా ,బోడా మంగేజీ నాయక్ , హట్కర రాంబాబు , మాలోత్ బావ్సింగ్ , లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు. 8 వ రైతు బీమా పథకం పాలసీ సంవత్సరం యొక్క ముఖ్య సూచనలు:5 జూన్ 2025 నాటికి కొత్తగా వచ్చిన, పట్టాదారు పాసుబుక్కు కలిగి,వయసు 18 నుంచి 59 ( 14. ఆగస్టు.1966 నుండి 14. ఆగస్టు.2007 మధ్య జన్మించిన వారై ఉండాలి)సంవత్సరాల వయసు కలిగిన రైతులందరూ రైతు బీమా పథకం కొరకు ఆయా వ్యవసాయ విస్తరణ అధికారిని కలిసి రైతు భీమ పథకానికి దరఖాస్తు చేసుకోవాల్సిందిగా కోరుచున్నాము. గతంలో రైతు బీమా చేయించుకున్న రైతులు బీమా లో మార్పులు చేర్పులు అనగా ఆధార్లో లేదా నామిని చనిపోతే మార్పులు కొరకు మాత్రం చివరి తేదీ 12. ఆగస్టు.202513.0 ఆగస్టు.2025 తేదీ రైతు బీమా పథకం కొరకు దరఖాస్తు చేయుటకు ఆఖరి తేదీ కావున రైతులందరూ ఈ యొక్క విషయాన్ని గమనించుకొని కొత్తగా జూన్ 5 ,2025 నాటికి కామేపల్లి మండలం లో కొత్తగా పట్టా పాస్ బుక్స్ వచ్చిన రైతులందరూ తమ యొక్క వ్యవసాయ విస్తరణ అధికారి గారిని కలిసి రైతు బీమా పథకం కొరకు దరఖాస్తు చేసుకోవాల్సిందిగా కోరుచున్నాము. దరఖాస్తు కొరకు కావలసిన పత్రాలు దరఖాస్తు రైతు పట్టాదారు పాస్ బుక్ జిరాక్స్ రైతు ఆధార్ కార్డు జిరాక్స్ నామిని యొక్క ఆధార్ కార్డు జిరాక్స్ఆధార్ కార్డు లో 18 సంవత్సరాలు నుంచి 59 సంవత్సరాలు వయస్సు ఉన్న రైతులు మాత్రమే రైతు కొరకు దరఖాస్తు చేసుకోవాలి.

## నిరుపేద కుటుంబానికి నిత్యావసర ల పంపిణీ



**టీ మీడియా,ఆగస్టు 10,రామగుండం ప్రతినిధి:**రామగుండం ఇందిరమ్మ కాలనీ,హౌసింగ్ బోర్డ్ లో సెంట్రింగ్ కార్మికునిగా పనిచేసుకుని జీవనం పొందుతున్న సామల సతీష్ ప్రమాదవశాత్తు గాయపడి నడుమును కోల్పోయి ఆచేతన స్థితిలో ఉన్న విషయాన్ని పల్లికొండ రాజేష్,భరోసా స్వచ్ఛంద సంస్థ,వారికి తెలియజేయగా భరోసా ఆర్గనైజర్ నసీమా,రామగుండం లయన్స్ క్లబ్ మగువ సెక్రటరీ శశికళ,వారు వెంటనే స్పందించి,క్లబ్ మగువ మెంబర్ కళ్యాణి బర్త్ డే సందర్భంగా, ఆదివారం అధ్యక్షులు వీణ సింగ్ తోడ్పాటుతో, పలువురు పుర ప్రముఖుల,మధ్య వారి కుటుంబ సభ్యులకు నిత్యవసర వస్తువులను,అందజేయడం జరిగింది. అదేవిధంగా అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా పల్లికొండ రాజేష్ మాట్లాడుతూ...పనిచేసుకునే జీవనం పొందే సామల సతీష్ కుటుంబం నేడు తన ఆ చేతన స్థితితో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నదని వారి సంఘటనను భరోసా వారికి తెలియపరచిన వెంటనే రామగుండం లయన్స్ క్లబ్ ఆఫ్ మగువ వారు స్పందించి,మానవత్వంతో నిరుపేద కుటుంబానికి నిత్యావసర వస్తువులను అందజేయడం మానవ సేవే మాధవ సేవగా మారిందని వారి సేవలు వెల కట్టలేని వని లయన్స్ క్లబ్ ఆఫ్ మగువ మెంబర్ కళ్యాణి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో రామగుండం లయన్స్ క్లబ్ వారు,తదితరులు పాల్గొన్నారు.

# జాబ్ పోయింది

### పర్సనల్ లోన్‌తో పరేషాన్




**టి మీడియా, ఆగస్టు 10, హైదరాబాద్ బ్యూరో:** రాష్ట్రంలో బ్యాంకుల్లో వ్యక్తిగత రుణాలు తీసుకుని నెలవారీ కిస్తీలు కట్టలేక ఇబ్బందులు పడుతున్న వారి సంఖ్య క్రమంగా పెరుగుతోంది. ఐటీ, ఇతర రంగాల్లో ఉద్యోగాల కోతలతో ప్రైవేటు ఉద్యోగులు రుణ వాయిదాలు కట్టలేకపోతున్నట్లు బ్యాంకర్లు అంచనా వేస్తున్నారు. తెలంగాణలో గత ఆర్థిక సంవత్సరం (2024-25) చివరికి వ్యక్తిగత రుణ ఖాతాల ఎగవేతల సొమ్ము రూ.1,442 కోట్లు దాటింది. ఇది క్రమంగా పెరుగుతున్నట్లు పలు బ్యాంకులు పేర్కొన్నాయి. ప్రధానంగా గృహ, వాహనాలు, ఇతర వ్యక్తిగత అవసరాలకు, క్రెడిట్? కార్డులపై రుణాలు తీసుకుంటున్నారు. ఉద్యోగాలు కోల్పోతే నెలవారీ కిస్తీలు కట్టలేక ఇబ్బందులు పడుతున్నారు. వరుసగా మూణ్నెల్ల పాటు కిస్తీలు చెల్లించని ఖాతాదారుడిని ఎగవేత జాబితా(ఎన్‌పీఏ)లో బ్యాంకులు నమోదు చేస్తున్నాయి. తర్వాత వారిపై జరిమానాల భారం పడుతోంది.

### లక్ష్యాన్ని నిర్దేశిస్తే వినని బ్యాంకులు


రాష్ట్రంలో ఏ రంగానికి ఎన్ని కోట్లు లోన్స్? ఇవ్వాలని ప్రతి ఆర్థిక సంవత్సరం ముందు లక్ష్యాలను రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమితి (ఎస్‌ఎల్‌బీసీ) ప్రకటిస్తుంది. గత ఆర్థిక సంవత్సరంలో పలు బ్యాంకులు వ్యవసాయ రుణాల కన్నా వ్యక్తిగత రుణాలు భారీగా ఇచ్చినట్లు తేలింది. ఒక ప్రభుత్వ బ్యాంకు వ్యవసాయ రుణాల కింద రూ.79.82 కోట్లు ఇవ్వాలని లక్ష్యంగా నిర్ణయిస్తే, కేవలం రూ.13.30 కోట్లు (16.66 శాతం) రుణాల మంజూరు చేసింది. ఇదే బ్యాంకుకు వ్యక్తిగత రుణాల కింద రూ.1,063 కోట్లు ఇవ్వాలని చెప్పగా, ఏకంగా రూ.1785 కోట్లు (167.95 శాతం) ఇచ్చినట్లు వెల్లడైంది. మరో ప్రైవేటు బ్యాంకుకు వ్యక్తిగత రుణాల కింద రూ.33.52 కోట్లు ఇవ్వాలని నిర్దేశిస్తే, ఏకంగా రూ.1379.47 కోట్లు (4115 శాతం) ఇచ్చినట్లు తెలిసింది. మరో ప్రైవేటు బ్యాంకు లక్ష్యం కన్నా 456 శాతం అదనంగా రుణాలు ఇచ్చింది. వ్యక్తిగత అప్పులపై అధిక వడ్డీ వస్తున్నందున బ్యాంకులు పూచీకత్తు సరిగా చూసుకోకుండా రుణాలు మంజూరు చేస్తున్నాయని, దీనివల్ల ఆర్థిక స్తోమత లేనివారు కిస్తీలు కట్టలేక ఎగవేతదారుల జాబితాలో చేరుతున్నారని ప్రముఖ బ్యాంకు ఉన్నతాధికారి ఒకరు చెప్పారు.

### లోన్ తీసుకున్న వారి నుంచి కొత్త వ్యాపారం

క్రెడిట్? కార్డును ఉపయోగించుకుని లేదా బ్యాంకుల్లో వ్యక్తిగత రుణాలు తీసుకుని నెలవారీ కిస్తీలు కట్టలేని వారిని ఆదుకునేందుకు కొందరు నగదు చెల్లింపు దందా చేస్తున్నారు. ఇందుకుగానూ లోన్ తీసుకున్న వారి నుంచి రూ.వందకు నెలకు రూ.3 నుంచి 5 వరకు వడ్డీలు తీసుకుంటున్నారు. గతంలో బంగారం తాకట్టు పెట్టి బ్యాంకులో రుణం తీసుకునే వారు ప్రతి ఆర్నెల్లు లేదా ఏడాదికి ఒకసారి వడ్డీ, అసలు చెల్లించి లోన్ తీర్చేవారు. ఇక నుంచి నెలవారీగా వడ్డీ సొమ్మును చెల్లించాలని ఆదేశాలు జారీ చేసినట్లు ఒక బ్యాంకు మేనేజర్ తెలిపారు. ఇలా చెల్లించలేని వారు కూడా ప్రైవేటు వ్యాపారులను ఆశ్రయిస్తున్నారు.

# డబ్బు కట్టి మనసారా ఏడ్వండి

### హైదరాబాద్‌లో క్రైయింగ్ క్లబ్




**టి మీడియా, ఆగస్టు 10, హైదరాబాద్ బ్యూరో:** బాధ, డబ్బు రెండూ ఒక్కటే. దాచుకుంటే పెరుగుతాయి. పంచుకుంటే తగ్గుతాయి" ఓ సినిమాలోని ఈ డైలాగ్ జీవితానికి కూడా వర్తిస్తుంది. మన కష్టాలు, బాధలు సన్నిహితులతో పంచుకుంటే మనసుకు ప్రశాంతత దక్కుతుంది. కానీ ఇప్పుడున్న కాలంలో మన బాధలు ఎవరితో చెప్పుకోలేం. కొందరైతే పట్టించుకోరు కూడా. చులకనగా చూస్తారని అదో బాధ. కొందరు నామమాత్రంగా వింటారే తప్పా ఎలాంటి ప్రయోజనం ఉండదు. ఇదే ఇతివృత్తంతో హైదరాబాద్‌లో 'ది క్రై క్లబ్ ఎంబ్రేస్ యువర్ ఎమోషన్స్' పేరుతో కొందరు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. పరిచయం లేకపోయినా అందరూ ఒక్కచోట చేరి తమ బాధలు, వారు పడ్డ ఇబ్బందులు, ఆవేదనను పంచుకుని ఉపశమనం పొందుతున్నారు. విదేశాల్లో మొదలైన ఈ పోకడ మన దేశంలోనూ విస్తరిస్తోంది. లాఫ్టర్ థెరపిస్ట్ కమలేష్ గుజరాత్‌లోని సూరత్‌లో 2017లో తొలిసారిగా 'హెల్తీ క్రైయింగ్ క్లబ్'ను ఏర్పాటు చేశారు. క్రమేణా ముంబయి, బెంగళూరు, చెన్నై తదితర ప్రాంతాల్లో ఇవి విస్తరించాయి.

### ఈ క్లబ్‌కు ఎలా వెళ్లాలి అంటే?

ఇటీవల హైదరాబాద్‌లోనూ ఈ క్రైయింగ్ క్లబ్‌లను నిర్వహిస్తున్నారు. ఈ క్లబ్?కు వెళ్లాలని అనుకుంటే కొంత మొత్తం ఆన్?లైన్?లో చెల్లించాలి. నిత్యజీవితంలో ఒత్తిళ్లు, సవాళ్లను ఎదుర్కొంటున్నావారు దీనిపై ఎక్కువ ఆసక్తి కనబరుస్తున్నారు. ఇందులో పాల్గొనే వారు తమ బాధలను, జీవితంలో ఎదురైన సంఘటనలను గుర్తు చేసుకుంటారు. గైడెడ్? మెడిటేషన్ ద్వారా గుండెలవిసేలా రోదిస్తారు. సెషన్స్ వారిగా వెళ్తారు. అక్కడ థెరపీలుంటాయి. అందరితో మాట్లాడుతారు. మీ సమస్యలను, పడుతున్న మనోవేదనను చెప్పుకోవచ్చు. అలా ఒకరున్నరనే భావన కలుగుతుంది. ఇలా కొందరు తమకు బాధలు చెప్పుకోడానికి ఎవరూ లేరని ఆన్?లైన్ యాప్స్?కు అడిక్ట్? అవుతున్నారు. డబ్బులు పోగొట్టుకుంటున్న ఉదంతాలు చూస్తూనే ఉన్నాం. మరోవైపు ఒంటరిగా ఉన్న అమ్మాయిలను, అమ్మాయిలను టార్గెట్ చేసి సోషల్ మీడియాలో మాటలు కలిపి మోసగిస్తున్నారు. ఇప్పుడున్న కాలంలో రోజు నా అనుకున్న వాళ్లతో సమయం కేటాయించలేక వీకెండ్? ప్లాన్? చేసి మరి గడుపుతున్న కాలం ఇది. అలాంటిది బాధలు ఎవరు పట్టించుకుంటారు. కాలంతో పరుగులు తీస్తారంతే. ఇలాంటి పరిస్థితుల్లో బాధను చెప్పుకోవడం కష్టం. వారి ఉద్యోగాలు, కుటుంబాలు ఇదే వారి ప్రపంచం. అందుకే ఇలాంటి క్రైయింగ్ క్లబ్‌లకు ఆదరణ పెరుగుతుంది.

## పోచమ్మ బోనాల వేడుకలో పాల్గొన్న మనాలి ఠాగూర్...



**టీ మీడియా,ఆగస్టు10, రామగుండం ప్రతినిధి** :రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాగూర్ సతీమణి, సాంఘిక సేవిక,కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు మనాలి ఠాగూర్,శివాజినగర్ కూరగాయల మార్కెట్ లో నిర్వహించిన పోచమ్మ బోనాల జాతరలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి, భక్తులతో కలిసి బోనాలు సమర్పించి,ఆలయాలను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం గమనార్హం. ఈ సందర్భంగా మనాలి ఠాగూర్ మాట్లాడుతూ...బోనాలు మన తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల ప్రతీక. దేవీ అమ్మవారిని ఆరాధించడం వల్ల ప్రజల జీవితం ప్రశాంతంగా సాగుతుంది,అని అన్నారు. ఆమెతో పాటు పలువురు స్థానిక కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు,మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం పూజారులను, ఆలయ కమిటీ సభ్యులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు, తదితరులు ఉన్నారు.